ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 24.01.2026 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. సింగరేణి సంస్థ జారీ చేసిన టెండర్లను రాష్ట్ర ప్రభుత్వం రద్దుచేసినట్లు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.
2. 2014 సంవత్సరం నుంచి సింగరేణిలో గనుల కేటాయింపు, టెండర్ల వ్యవహారానికి సంబంధించి శ్వేతపత్రా న్ని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు.
3. పేద మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిర మహిళ శక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తోందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.
4. సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా 4 వేల ప్రత్యేక బస్సు సర్వీస్ లను మేడారానికి నడుపుతున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

భట్టి విక్రమార్క

సింగరేణి సంస్థ టెండర్లను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసినట్లు ఉపముఖ్యమంత్రి భ ట్టి విక్రమార్క తెలిపారు. టెండర్ల వ్యవహారంలో అభియోగాలు , ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన వెల్లడించారు. 2014 నుంచి సింగరేణి సంస్థ నిర్వహించిన అన్ని టెండర్లపై విచారణ జరిపిస్తామని అన్నారు. తాడిచర్ల నుంచి నైనీ బ్లాక్ వరకు అన్నింటిపై దర్యాప్తు చేస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన నుంచి వచ్చిన వెంటనే దీనికి సంబంధించి కీలక ఆదేశాలు జారీ చేస్తామన్నారు. కాగా, వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా సమాజంలో మార్పు తీసుకురావడం కోసమే తాను రాజకీయాల్లోకి వచ్చానని.. తన నిజాయితీని ఎవరూ శంకించాల్సిన అవసరం లేదని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

డెస్క్

బండి సంజయ్

2014 నుంచి ఇప్పటివరకు సింగరేణిలో గనుల కేటాయింపు, టెండర్ల వ్యవహారానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో కన్నా ఎక్కువగా ప్రస్తుతం తెలంగాణలో గనుల దోపిడి కొనసాగుతోందని ఆయన

అన్నారు. సింగరేణి కార్మికులు సంస్థ మనుగడ కోసం ఎన్నో పోరాటాలు చేశారన్నారు. కానీ రాష్ట్రప్రభుత్వం సింగరేణిని అప్పుల పాలు చేసిందని, సింగరేణికి చెల్లించాల్సిన 42 వేల కోట్ల రూపాయాలు వెంటనే ఇవ్వాలని ఆయన అన్నారు. కాగా, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నిష్పాక్షికంగా విచారణ జరిపించాలని, అసలు దోషులకు శిక్ష పడేలా చేయాలని ఆయన పేర్కొన్నారు.

డెస్క్

అగ్నిప్రమాదం

హైదరాబాద్ నాంపల్లిలోని ఓ ఫర్నిచర్ షాపులో అగ్నిప్రమాదం సంభవించింది. ఇందులో ఆరుగురు వ్యక్తులు చిక్కుకున్నారని అధికారులు అనుమానిస్తున్నారు. దుకాణం సెల్లార్ లో దట్టంగా పొగ అలముకోవడంతో, రోబో సాయంతో రెస్క్యూ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. ఘటన స్థలాన్ని నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ సందర్శించారు.

డెస్క్

ఫోన్ ట్యాపింగ్

ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు నిష్పక్షపాతంగా జరుగుతుందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బీఆర్ఎస్ కార్యనిర్వహక అధ్యక్షుడు కే. తారకరామారావును నేరస్థుడిగా కాకుండా సాక్షిగానే సమాచారం కోసం విచారణకు సిట్ పిలిచిందని ఆయన పేర్కొన్నారు. ఫోన్ టాపింగ్ తీవ్రమైన రాజ్యాంగ ఉల్లంఘన అని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు N రామచంద్రరావు అన్నారు. గత రెండు సంవత్సరాలుగా ఈ కేసు దర్యాప్తు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆయన విమర్శించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే దోషుల్ని వెంటనే అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

డెస్క్

డీకే అరుణ

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బేటీ బచావో.. బేటీ పడావో పథకం బాలికల సమగ్ర వికాసానికి, ఆర్థిక చేయూత దోహదపడుతుందని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ అన్నారు. మహబూబ్ నగర్ లో ఈరోజు మిషన్ వాత్సల్య పథకం ద్వారా కోటి 35 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన బాలసదనం నూతన భవనాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...

Byte: ఎంపీ డీకే అరుణ

పీటీసీ, మహబూబ్ నగర్

తిరుమల-రథసప్తమి

రేపు రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని తిరుమలకు వచ్చే భక్తుల రద్దీ పెరిగింది. తిరుమల శ్రీవారు రేపు ఏడు విధాలైన వాహనాల్లో ఒకే రోజు మా డ వీధులలో విహరించనున్నారు. అలిపిరి నడక మార్గంలో కూడా భక్తులు సందడి పెరిగింది. గోవింద మాలలు ధరించిన భక్తులు అలిపిరి మార్గం గుండా తిరుమల చేరుకుంటున్నారు.

డెస్క్

రంజాన్-నల్గొండ

శాంతి సామరస్యాలకు, సౌజన్య పురితమైన భావాలకు రంజాన్ మాసం ప్రతీక అని నల్లగొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. ఈ రంజాన్ మాస ఉపవాస దీక్షలను శాంతియుతంగా, మత సామరస్యంతో నిర్వహించుకోవాలని సూచించారు. రంజాన్ మాసంలో మసీదుల్లో జరిగే ప్రార్థనలు , ఇఫ్తార్ కార్యక్రమాలు, ఇతర ధార్మిక కార్యక్రమాలు ప్రశాంతంగా కొనసాగించాలని, విద్యుత్, తాగునీరు, పారిశుధ్య

సదుపాయాల్లో అంతరాయం లేకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

పీటీసీ నల్లగొండ జిల్లా

మంత్రి లక్ష్మణ్ కుమార్

పేద మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిర మహిళ శక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తోందని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా రాయికల్ లో ఈరోజు జరిగిన ఇందిర మహిళ శక్తి సంబరాల లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా 42 సంఘాలకు సుమారు 11 లక్షల రూపాయల వడ్డీలేని రుణాల పంపిణీ చేసారు. పట్టణంలో 7 కోట్ల రూపాయలతో తలపెట్టిన వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎంఎల్ఏ సంజయ్ కుమార్ ,జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు.

జగిత్యాల జిల్లా, పీటీసీ

ప్రగతి

కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం సుపరిపాలనకు ప్రాముఖ్యతను కల్పిస్తూ దేశాన్ని అన్ని రంగాలలో ప్రగతి పథంలో నడిపించడానికి అనేక ప్రణాళికలు రూపొందించుకుంటూ అమలు చేస్తోంది. అందులో భాగంగా ప్రో-యాక్టివ్ గవర్నెన్స్ పేరిట ప్రజల అవసరాలను ముందస్తుగా గమనించి అందుకు అనుగుణంగా ప్రభుత్వ కార్యక్రమాలను రూపొందిస్తోంది.

2015సంవత్సరంలో ప్రారంభమైన ప్రో-యాక్టివ్ గవర్నెన్స్ అండ్ టైమ్లీ ఇంప్లిమెంటేషన్.. ప్రగతి అనే ఫ్లాగ్ షిప్ వేదిక 50 వ సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించారు. మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, పురోగతిని పర్యవేక్షించడానికి వీటి విషయంలో జాప్యానికి కారణమయ్యే సమస్యల పరిష్కారానికి జవాబుదారీతనానికి, పారదర్శకతకు ఈ సమావేశం ఉపకరించింది. ఈ ప్రత్యేక శ్రేణిలో భాగంగా ఈ రోజు చత్తీస్ గఢ్ లోని 30వ నంబర్ జాతీయ రహదారికి సంబంధించిన రాయ్ పూర్-కోడెబోడ్ నాలుగు లైన్ల రహదారి నిర్మాణ ప్రాజెక్టుపై ఒక విశేష కథనాన్ని అందిస్తున్నాం.

30 వ నంబరు జాతీయ రహదారిపై 43 కిలోమీటర్ల పొడపైన రాయ్‌పూర్–కోడెబోడ్ విభాగాన్ని నాలుగు లైన్లుగా అభివృద్ధి చేయడం వల్ల ఛత్తీస్‌గఢ్‌లో రోడ్లు, మౌలిక సదుపాయాల ఆధునీకరణ దిశగా ఒక ముఖ్యమైన ముందడుగు పడింది. ఈ

ప్రాజెక్టును జాతీయ రహదారి అభివృద్ధి కార్యక్రమం కింద జాతీయ రహదారి ప్రాధికార సంస్థ (NHAI) అమలు చేసింది.

2023 ఫిబ్రవరిలో PRAGATI వేదికపై ఈ ప్రాజెక్టు సమీక్షకు వచ్చింది. PRAGATI సమీక్ష అనంతరం PMG, ఉప-సమూహాలు, రాష్ట్రస్థాయి సమీక్షల ద్వారా రోడ్డు రవాణా , రహదారుల మంత్రిత్వ శాఖ, విద్యుత్ శాఖ, రక్షణ మంత్రిత్వ శాఖ, NTPC, DRDO మరియు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అవగాహన ఏర్పడింది . ఫలితంగా ప్రాజెక్టు 100 శాతం పురోగతిని సాధించి, 2023 జూన్ 20న ప్రారంభమైంది. మిగిలిన భూసంబంధిత సమస్యలు , నిర్మాణ సామగ్రి సరఫరా అడ్డంకులను పరిష్కరించడంలో PRAGATI కీలక పాత్ర పోషించింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన సంస్థలన్నీ సమన్వయంతో వ్యవహరించడంతో.. సకాలంలో ఈ ప్రతిష్టాత్మక జాతీయ రహదారి నిర్మాణ ప్రాజెక్టు పూర్తి అయింది.

NSD

మేడారం

సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా 4 వేల ప్రత్యేక బస్సులను మేడారానికి నడుపుతున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈరోజు మేడారం సమ్మక్క-సారలమ్మ అమ్మవార్లను మంత్రులు పొన్నం ప్రభాకర్, దనసరి అనసూయ సీతక్క ఈరోజు దర్శించుకున్నారు. మేడారంలో 50 ఎకరాల్లో ఏర్పాటు

చేసిన తాత్కాలిక ఆర్టీసీ బస్టాండును మంత్రులు ప్రారంభించారు. మహిళా శక్తి పథకం కింద మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని ఆయన అన్నారు.

డెస్క్

అజారుద్దీన్

నల్లగొండ జిల్లాలోని జాన్ పహాడ్ దర్గా హిందూ ముస్లిం ల మధ్య సోదర భావానికి ప్రతీకగా నిలుస్తుందని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ అన్నారు. ఈరోజు ఆయన జాన్ పహాడ్ దర్గాను దర్శించుకున్న అనంతరం మాట్లాడుతూ...

బైట్.... మహమ్మద్ అజారుద్దీన్

పీటీసీ నల్లగొండ జిల్లా

ఇందిరమ్మ ఇళ్లు

ఇందిరమ్మ ఇళ్ల పథకంపై హౌసింగ్ కార్పొరేషన్ ఎండి గౌతమ్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ పథకంలో అవినీతికి పాల్పడే వారిని ఏ మాత్రం ఉపేక్షించవద్దని ఆయన అధికారులకు సూచించారు. ఎక్కడా అవినీతికి ఆస్కారం

లేకుండా పారదర్శకంగా  లబ్ధిదారులకు ఇళ్లు కేటాయించాలన్నా రు.  జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆయన ఆదేశించారు.

డెస్క్

ఒగ్గుడోలు

జనవరి  26న న్యూఢిల్లీ కర్తవ్యపథ్ లో నిర్వహించే గణతంత్ర వేడుకల్లో పెరేడ్ లో తెలంగాణ సంస్కృతికి ప్రత్యేక స్థానం దక్కనుంది. తెలంగాణ ప్రత్యేక కళారూపమైన ఒగ్గు డోలు విన్యాసాన్ని 30 మంది కళాకారుల బృందం ప్రదర్శించనుంది.

డెస్క్

సర్పంచులు

గ్రామ  పంచాయితీల అభివృద్ధిలో సర్పంచ్ లదే ప్రధాన భూమిక అని    అసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు.

జి.మహేష్ ఆసిఫాబాద్ జిల్లా పిటిసి